ఫలాన ఆనందరావుకు నేను విసిరిన వలపుగీతమంటాడు
సుబ్బారావునుద్దేశించి స్వరపరచిన శృంగార గేయమంటాడు
మొదట్లో కోపం తన్నుకొచ్చేది
రాన్రానూ అలవాటైపోయింది
ఆయన జోకుల్ని అలా గాలికి అర్పణ చేసేదాన్ని
సహనం నశించినప్పుడు చివాల్న తలెత్తి
ఆయన కళ్లల్లో సూదులు గుచ్చేదాన్ని
పూటో, అరపూటో మనిషిలా....
మళ్ళీ మామూలే!

ఉన్నట్లుండీ నిన్న సాయంత్రం నా నరాల్ని తెంచేశాడు
చెయ్యి చేసుకోకుండానే, కనీసం తాకనైనా తాకకుండానే
గుప్పెడు గుండెను ముక్కలు చేసి సెలగపారతో సిబ్బికెత్తాడు
సాయంత్రం ఆఫీసు నుంచి రాగానే స్వీటుప్యాకెట్టుతో
ఎదురెళ్ళాను
మీరు తండ్రి కాబోతున్నారని చెప్పగానే
కళ్లల్లోకి నక్షత్రాల్ని పిండుకున్నాడు
ఆనందంగా నాకూ స్వీటు తినిపించాడు
ఆరేడు నిమిషాలు.. మహా అయితే పది నిమిషాలు!
టై విప్పి, షూ విసిరేసి
"నీ కడుపులో పెరుగుతున్న బిడ్డకు నేనే తండ్రినని
ప్రమాణం చెయ్యి" అన్నాడు
నా నోట్లోని స్వీటు విషం కక్కింది
కడుపులో, డైనోసార్ కదలాడింది

నాన్నా!

ఇప్పుడు నా చుట్టూ దడికట్టిన ముళ్ళకంపల్ని
ఎలా తెగనరకాలా అని బుర్రలు బద్దలు కొట్టుకోకండి
ఖండాంతరాల ప్రదక్షిణలో పోగుపడిన అనుభవాల నుంచి
నన్ను నేనెలా కాపాడుకోవాలో నేర్చుకున్నాను
నాకంటూ ఒక ప్రపంచాన్ని నిర్మించుకోవడానికి
రాళ్ళెత్తడం ప్రారంభించాను

ఇప్పుడీ లేఖ ఎందుకు రాస్తున్నానంటే....
మాధవయ్య మావయ్య గారమ్మాయికీ
అమెరికా సంబంధం ఖాయమైందని తెలిసింది
నా మాటగా చెప్పండి నాన్నా...
అతగాడు టక్కూ టైలతో పాటు టక్కుటమారాలు కూడా
కట్టుకున్నాడేమో చూడమనండి
ఎర్రటి చర్మం లోపల రక్తమాంసాలున్నాయో లేదో
పరీక్షించమనండి
ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఆ అబ్బాయికి ఎదుటివారిని
ఆత్మీయంగా ఆలింగనం చేసుకోగల మనిషితనం
ఉందో లేదో వాసన చూడమనండి
అంతే!
అంతకన్నా మిమ్మల్ని ఇంకేమీ కోరను
అమ్మకూ తమ్ముడికీ నా జ్ఞాపకాలు

ఉంటా మరి
మీ అమ్మాయి



ATA 2008
Competitions
II Prize Winner
Kavita
$50

# జీరో సైజు కోసం

కొణతం వెంకట రమణా రెడ్డి

కాట్‌వాక్ క్వీన్లు
స్పాట్‌లైట్ల వెలుగుల్లో
పిల్ల తెమ్మెరల్లా
హొయలు ఒలకపోస్తూ
అలా వచ్చి, ఇలా వెళ్తున్నారు.
హఠాత్తుగా
కుప్ప కూలింది ఓ మోడల్!
అందరి లో కలవరం
ఆ అందాల మోడల్ ఊపిరి ఆగింది.
కారణం 'ఆకలి'.
ఎక్కడ లావవుతామోనని
ఫ్యాషన్ ప్రపంచం విధించిన
జీరో సైజు కోసం
కటిక ఉపవాసాలు ఉంటూ
ఆకలి ని చంపుకుంటూ
తిన్నది వాంతి చేసుకుంటూ
విరోచనాలకు మందులు వాడుతూ
నాజూకు తనం కోసం
సెల్ఫ్ టార్చర్!
21 సంవత్సరాల బ్రెజిల్ మోడల్
అన్నా కరోలినా
'అన్నం' లేక మరణించ లేదు
'జీరో సైజు' కోసం
తనువు చాలించింది.
ఫ్యాషన్ షో నిర్వాహకులను
ఉరి తీయండి.
ఆఫ్రికా దేశాల్లో
గుప్పెడు మెతుకులు లేక
ఆకలి చావులు చస్తుంటే
ప్రపంచ స్థాయి ఫ్యాషన్ షోలకు
పేరొందిన 'మాడ్రిడ్' లో
నాజూకు తనం కోసం
అన్నం తినక, చిక్కి శల్యమైన
అందాల మోడల్స్ ఆకలి చావులు
విపణి అమ్మకాల కొరకు
మోడల్స్‌ను క్రియేట్ చేయాలి.
అమ్ముడు పోవాలి
కాస్మెటిక్స్, లిప్ స్టిక్స్, ఫేషియల్ క్రీమ్స్
'అమ్మడు' ఏమైతేనేం?
ఎంత స్వార్థం ఈ ఫ్యాషన్ షోలది!
ఈ అందాల మోడల్స్ గాజు బొమ్మలు.
గట్టిగా గాలివీస్తే పడిపోతారు.
కాస్త దూరం నడిస్తే నీరసిస్తారు.
ఎందుకీ అనారోగ్యపు అందం?
పౌష్ఠికాహారం, వ్యాయామం, నిద్ర
సానుకూల దృక్పథం, సరైన వ్యక్తిత్వం
అదే నిజమైన అందం.
ఇప్పుడు కావాల్సింది
దేనికీ పనికి రాని నాజూకు తనం కాదు
కావాల్సింది
ఆరోగ్యమైన, మేధస్సు గల,
ఆలోచనాత్మక అంతరంగం!
ఆకలి చావుల్లేని అందాల పోటీలకు
నిలవని నీడలాంటి ఆడతనం!!

ATA 2008
Competitions
II Prize Winner
Kavita
$50

# మాతృభాష మాధుర్యం

## నాగులచవితి వసంత రావు

భరత ఖండమందు ఆంధ్ర దేశమ్ములో
తెలుగు తల్లిపాలు లెస్స త్రాగి
అమృతమ్ము వంటి "అమ్మ" పదము మరచి
"మమ్మి" యనుచు లెస్స తిరిగినావు

రెక్కలొచ్చిన పక్షి ఎగిరిపోయిన పగిది
విత్తంబు కోసమై విదేశాలకేగి
ఉద్యోగంబులేక ఊడిగాలు చేసి
మాతృభాషనేమొ మరచినావు

ఆరంభశూరుడు ఆంధ్రుడేనటంచు
మధ్యలోనే తెలుగు మరచినావు
పరభాష మోజులో మాతృభాషను మరచి
ఆంధ్రమాతకు ద్రోహంబు చేసినావు

అవలక్షణాలున్న ఆంగ్లభాష కన్న
తేనెలొలుకుచున్న తెలుగుభాష మిన్న
రాయలు మెచ్చిన రాజభాష తెలుగు
మధురమైనట్టిది మాతృభాష తెలుగు

తెలుగు బిడ్డనంచు తెగ చెప్పుకొని నీవు
ఆంగ్లభాషలోన అతి ప్రయాసగ మాట్లాడి
మాతృభాష యనగ మౌనంబు వహియించి
తెలుగుభాషకు తెగులు సోకించినావు

తెలుగునాట బుట్టి తెలుగునాట పెరిగి
తెలుగు సంస్కృతియు తెలిసి నీవు
అన్యభాషలోన అతి యాసగ మాట్లాడి
తెలుగు తెలియనట్లు తెగపోజులిస్తివి

పొరుగు రాష్ట్రాలలో అతిదొడ్డ మనసుతో
మాతృభాషలోన మధురముగ మాట్లాడి
మాతృభాషామ తల్లిని బహుగ రక్షించగ
తెలుగు మాట్లాడుటకు తెగ సిగ్గుపడితివి

మాతృభాషలోన పరిపాలనను జరుప
ఉత్తర్వులెన్నియో వెడలుచున్నను గాని
మానసంబున నీకు మాతృభాష పైన
ప్రేమ పుట్టకపోతె ఫలితమేమి ?

విజ్ఞులైనవారు విషయంబు గ్రహియించి
ఆంధ్రమాత హృదయ స్పందనను గమనించి
నిత్యజీవితాన అత్యంత ప్రేమతో
మాతృభాష తెలుగు మరువకుందురు గాక !



# సెక్సీ పెద బాలశిక్ష!

గుర్రాల రమణయ్య

ATA 2008
Competitions
II Prize Winner
Kavita
$50

ఏడో తరగతి
సైన్సు పాఠం చదువుతూ
అమ్మా చూచుకం అంటే
ఏంటే అర్థం అని
బుజ్జిగాడు అడిగినపుడు
అమ్మతనానికి
అర్థం చెప్పలేక
సిగ్గుతో సగం చచ్చిపోయాన్నేను!

రాకెట్‌లను గురించి
యం.బి.బి.యస్. రాతల గురించి
నేర్పిస్తారనుకున్న
క్లాస్ రూమ్‌లో
జాకెట్లను గురించి
పాఠాలుంటాయని
నాకేం తెలుసు!

బడిలో పాఠాలకన్న
పంతులమ్మ పవిటి మీదే
మక్కువ కనబరిస్తే
గురుదేవోనమః
అనే నానుడి
శృంగార పాఠాల నోటిలో
నాశనమవుతుంటే
విందుకి చదువులు
సాంప్రదాయాలు
భారతీయ సంస్కృతిని
స్త్రీ అంగాంగదృశ్యాలతో
పాఠాలు చేసి
తరగతి గదిలో
వల్లెవేస్తుంటే

ఇప్పుడు
ఇండియాలో నాకు
అమెరికా, యింగ్లాండులే
కనబడుతున్నాయి!

నడిబజార్లో
సందు గొందుల్లో
నీలిచిత్రాల పడగనవ్వులో
ఏ ఉన్నతినందుకోవాలని
ఏం సాధించాలని
ఏం బావుకుందామని
ఈ జుగుప్సాకర
నూతన ప్రక్రియలు
చదువుకునే రోజుల్లో
జ్ఞానార్జనే ధ్యేయమవ్వాలిగానీ
మనసు మరోవైపు
తాత్కాలిక ఆకర్షణలకు
బానిసయితే
భావి భారత పౌరులు
ఎలా రూపుదిద్దుకుంటారు?

అర్ధరాత్రే కాదు
పట్టపగలైనా
అమ్మ ఒంటరిగానే కాదు
బిడ్డతోనైనా
గమ్యాన్ని చేరగలదా?
ఎటువైపు యీ గమనం?
ప్రశ్నార్థకమే!
సిటీబస్ లో
వాలుజడ వెనుక
నిలవడినప్పుడు

శరీరసుగంధం పీల్చిన శ్వాస
నరనరాల్లోకి
అగ్గిపుల్లను పంపిస్తుంది
అలా నిన్నటివరకు
నను ముట్టికోకు
నామాల కాకి
అన్న ఎగనామాలే
తాకితే నిప్పపర్వతాలవుతున్నాయ్!

క్లాసు పుస్తకాల మధ్య
నెమలి యీకల్ని దాచుకుని
మీరు నేనూ మురిసిపోయిఉంటాం!
ఇప్పుడే డైరీ పేజీ తిప్పినా
ఐశ్వర్యా రాయ్, ఇలియానాల
అందాల ఆరబోతలే!

చిన్న చిరునవ్వుకోసం
ఒక జీవితకాలాన్ని
వీధి మలుపు చివర్లో
వృధాచేసిన పాతతరాన్ని చూసి
డిస్కోక్లబ్బులు, కాఫీడేలు
పక్కున పగలబడినవ్వుతున్నాయి.

సగం చింపేసిన
సినిమా టికెట్లు చూడండి
ఓలె సెవన్ డేస్ ఛాలంజిలా
సుగంధాలు విరబూస్తాయి!
వేదాలని పుక్కిట పురాణాలని
ఇంట్లో అమ్మమ్మ పారాయణ చేస్తూ
కూర్చున్నంతకాలం
క్లాసుల్లోంచి ఎగిరిపోయిన

రంగుల చిలక
ఇందిరా పార్కు చెట్టు కొమ్మలమీద
వాలుతుంది!

కాలం మారిపోయిందని
కన్నీళ్ళు పెట్టుకుంటున్న నా తండ్రీ
కాలం కాలంగానే ఉంది
కన్నెతనం కోడెతనం
రుతువులు మారుతోంది
ఇప్పుడు ఏ ప్రశ్నకు సమాధానం కావాలన్నా
సెవెన్త్ క్లాస్ సైన్సు బుక్కులో
సెక్సీపాఠం తీసి చదవాల్సిందే!

---



# మాతృమూర్తి మమకారం

అమ్మ అన్న పిలుపులో ఎంత ఆర్తి
జన్మకంత సరిపోవును ఆ తృప్తి
తియ్యనైనది ఆ పలకరింత
తనివి తీరనిదా పులకింత
మమతల కోవెలలో
వెలసిన ఆ దేవత
జ్ఞాన దీపిక! ఆ అమ్మ
జగముకంతా జననీ
జన్మనిచ్చిన తల్లి
జ్ఞానమిచ్చిన తల్లి
రీతియేదో! నీతి ఏదో
మంచి ఏదో! చెడ్డయేదో
తెలియజేసిన అమ్మరా
త్యాగనిధి - తల్లిరా
మాతృమూర్తి మమకారం
నాకెంతో రక్షరా! అశిస్సురా
దేవుడిచ్చిన వరమురా
దైవముకన్న మిన్నరా!
కడుపునిండ తిండిపెట్టు
కన్న కడుపు పేగురా
నీ ఉన్నతి, నీ సౌఖ్యం
కోరుకునే తల్లిరా
అలుసు చేయకమ్మనెపుడు
తృంచకమ్మ విలువలెన్నడు.

# బాల్యం
## కె.వి. ప్రసాదు

బాల్యాన్ని బుర్ర లేకుండా పోగొట్టుకున్నాను
కన్ను మూసి కన్ను తెరిచేలోగా నా చేతిలోంచి
జర్రున జారిపోయింది కాలం పాదరసంలా!

కోతికొమ్మచ్చి ఆటలు ఆడకుండానే
తొక్కుడు బిళ్ళ ఆటల్లో గెంతకుండానే
ఎండలోపడి కర్రాబిళ్ళా ఆట నేర్వకుండానే
సంక్రాతికి భోగి పళ్ళు పోయించుకోకుండానే
అట్లతద్ది పర్వాన ఉయ్యాలలూగకుండానే
హెూలీ రంగులు ఒళ్ళంతా జల్లుకోకుండానే
ఉగాదిలో అనాదిగా కేరింతలు కొట్టకుండానే






శ్రీరామనవమికి రామలీల ఆడకుండానే
దసరాలు సరదాగా వేషాలు వేయకుండానే
దీపావళి బాణాలు కాల్చి మజా చేయకుండా
నా బాల్యం యిసుకలో నీరులా యింకిపోయి

గాడిద బరువులు మోస్తూ బడికి పోయా
వచ్చీరాని ఆంగ్లం ముక్కలు ముక్కున బట్టీపట్టా
ఇంటికి రాగానే బడిపని ఇంటిలో చేశా
నిద్రకళ్ళతో ప్రైవేటు పాఠశాలకు పరుగెత్తా
సెలవల్లో కూడ పరీక్షల కోసం తెగచదివా
పెరసి బాల్యంలో చదువులో బందీనయిపోయా!

నేస్తగాళ్ళతో సయ్యాటలు లేవు
తియ్యటి బామ్మ కథలు వినలేదు
తాతయ్యతో తైతక్కలాడలేదు
అమ్మమ్మతో మురిపాల తీసుకోలేదు
మామయ్యతో అచ్చికబుచ్చికలు లేవు
అత్తయ్యతో అనురాగం - మచ్చిక లేవు
బాలకార్మికుడిలా బడిలో బాల్యం
ఎద్దుల్లాగా చూచిరాతతో కుస్తీ!

కాలేజీకొచ్చి నవ్వడం మర్చిపోయా
భవిష్యత్తు మీద బెంగనిపించింది మరి
చదువులో సంసార సాగరంలో సరిగమలు
నిరంతరం సాగే దూరదర్శనం సీరియళ్ళు
ఖరీదైన కార్పొరేట్ ఖార్ఖాను చదువులు
నా పిల్లల బాల్యాన్ని దొంగలిస్తున్నాయి
నా శ్రీమతి కాలాన్ని - తలకాయను పిప్పిచేస్తున్నాయి
నాలో ఉత్సాహాన్ని - భావి ఆశలను చంపేసాయి

కాలం వెనక్కు నడిస్తే ఎంత బాగుండు
దేవుడు కనిపిస్తే బాల్య భిక్ష పెట్టమంటా
ఈసారన్నా తెలివిగా బాల్యాన్ని అనుభవిస్తా




# నిధి చాలా సుఖమా?

వేములపల్లి శంకరరావు

మనసులు

'డబ్బు'అనే రెండు తెలుగు అక్షరాలను

'MONEY' అనే అయిదు ఇంగ్లీష్ అక్షరాల్నీ మర్చిపోగలిగతే,

తమ జీవితాలనుంచి తీసేయగలిగితే

-ఈ ప్రపంచం ఇంతకన్నా బాగా.....

చాలా చాలా సంతోషంగా వుంటుంది. కదా!

.... ....

ఆసంతోషం

కల్మషంలేని పసిపాప బోసినవ్వులాగా

....

సందు చివర మలుపు తిరుగుతూ కళ్ళల్లో కళ్ళెట్టి

కిలకిల నవ్వుల 'లవ్ గ్రీన్ సిగ్నల్' ఇచ్చిన ప్రేయసితాలూకు

ఇప్పటికి మిగిలిపోయిన తొలిప్రేమ 'జ్ఞాపకం' లాగా

..

"శతమానం భవతిశాతాయి: పురుష

శ్శ తేంద్రియాయి ష్యేవేంద్రియే ప్రతితిష్టతి"

అంటూ వేద పండితులు శతగొంతులతో

నూతన వధూవరుల్ని దీవించే కమ్మని దీవెనలాగా

...

50ల్లో కలుసుకున్న వృద్ధ ప్రేమ జంట ఫ్లాష్ బ్యాక్ విఫలాల్ని

తిరగబోసి ఏరుకుంటున్న నాటి ప్రేమ తీపి కబుర్లలాగా

బాపు చిత్రాల్లాగా - 'చలం' ప్రేమ లేఖల లాగా

రంగనాయకమ్మ "అంధకారంలో" నవల విషాదంముందు

తీపిఫ్లాష్ లాగా

' చిత్తప్రసాద్' వొలకబోసుకున్న నలుపుతెలుపుల

డ్రాయింగ్ ఇంక్ విషాదచిత్రాలు అంతర్జాతీయ విజయం లాగా

....

నవ్వులు, కన్నీళ్ళు... మధ్యన బోలెడంత ప్రేమ

రాజ్ కపూర్ తీయతీయని పాటల సినిమాల్లాగా

...

'పారిస్' కు కలిగిన ఈశ్వర సాక్షాత్కారంలాగా

భగవాన్ శ్రీరమణ మహర్షి కళ్ళల్లోన దయానదులు.. కరుణా

సముద్రాల్లాగా

...

మినాకుమారి ఆరబోసుకున్న జుట్టులో ఒదిగి

సావిత్రి ముఖంలో ప్రకాశించే భారతియస్త్రీ నిండైన

సంప్రదాయంలాగా

...

'పోతన' ప్రహ్లాదుని ప్రార్ధనలాగా... వేమన పద్యంలాగా

యుగాలపాటు నిలిచే త్యాగరాజు స్వామివారి కీర్తన

'నిధి చాలా సుఖమా?' లోని వైరాగ్యపు చిరునవ్వులాగా...

...

SO.... ఇలాగా...' డబ్బు లేని లోకం '

ఎంత బావుంటుందో కదా?... ప్లీజ్.....

దయచేసి మీరు ఆలోచించండి!!

# కులం మతం
## ఆంకినీడు ప్రసాద్ నన్నపనేని

కులం కులమని కుళ్లిపోకురా
మతం మతమని మూఢుడవకురా
కర్తవ్యమే కులంరా
మానవత్వమే మతంరా (కులం)

పైనున్న నింగిదేంకులంరా
క్రిందున్న నేలదేం మతంరా
నింగి చూడదురా నీకులం
నేల తలచుదురా నీమతం
నింగికీ నేలకీ లేని కులాలు
మతాలు మనకొద్దురా(కులం)


వీచే గాలిదేం కులంరా
కాచే ఎండదేం మతంరా
గాలి చూడదురా నీకులం
నేల తలచదురా నీమతం
గాలికీ ఎండకీ లేని కులాలు
మతాలు మనకొద్దురా (కులం)

తాగే నీటిదేం కులంరా
నీడ నిచ్చే చెట్టుదేం మతంరా
నీరు చూడదురా నీకులం
చెట్టు తలచదురా నీమతం
నీటికీ చెట్టుకీ లేని కులాలు
మతాలు మనకొద్దురా(కులం)

పుట్టే జన్మభూమిదేం కులంరా
కాల్చే రుద్ర భూమిదేం మతంరా
జన్మభూమి చూడదురా నీకులం
రుద్రభూమి తలచదురా నీమతం
ఈ రెంటికీ లేని కులాలు
మతాలు మనకొద్దురా(కులం)

కురిసే వానదేం కులంరా
కాచే చేనుదేం మతంరా
వాన చూడదురా నీకులం
చేను తలచదురా నీమతం
వానకీ చేనుకీ లేని కులాలు
మతాలు మనకొద్దురా(కులం)

కులం లేదురా మతం లేదురా
మనిషి సృష్టించిన కులమతాలసలు లేనే లేవురా
కులం మతమని నువ్విడిపోకురా
వేరు చేసే స్వార్ధపరుల్ని తిప్పికొట్టరా
విడదీసే రాజకీయనాయకుల్ని తరిమికొట్టరా
కులాన్ని మతాన్ని కూకటివ్రేళ్ళతో పెకలించరా
కులాలు మతాల్లేని సమసమాజాన్ని నిర్మించరా
ముందున్న కర్తవ్యాన్ని గుర్తించరా
విశాలమైన మనస్సుతో ఆలోచించరా
మానవత్వపు విలువల్ని పెంచుకోరా
మనందరి రక్తం ఒక్కటేరా
మనషులంతా ఒక్కటేరా(కులం)



ATA 2008
Competitions
II Prize Winner
Kavita
$50

## 'ఉపాధ్యాయుణ్ణి నేను
### కె. మురళీ చెర్రీ

ఉపాధ్యాయుణ్ణి నేను
అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి
విజ్ఞానమనే వెలుగును నింపే ఉపాధ్యాయణ్ణి నేను
నా హృదయ పూదోటలో పెరిగే కుసుమాలు పిల్లలు
జ్ఞానమనే జలాన్ని పోస్తూ....
విజ్ఞానమనే నిరులెత్తిస్తా..........
క్రమశిక్షణతో నడిపిస్తూ.......
భావిభారత పౌరులుగా తయారు చేస్తా......
మాతృభాషలోని మాధుర్యాన్ని చవి చూపిస్తూ.....
తెలుగులోని వెలుగును అందిస్తూ......
గణిత, సామాన్య, సాంఘీక శాస్త్రాలను నేర్పిస్తూ.....
పిల్లలు సేవలో నా జీవితం ధన్యమని భావిస్తా.
　　తల్లిలా లాలిస్తూ....
　　తండ్రిలా రక్షిస్తూ.....
　　మిత్రునిలా చేరదీసి....
　　ఆప్తునిలా ఆదరిస్తూ......
నా వృత్తిజీవితాన్ని పిల్లలకి అంకితం చేస్తా.

## మహితాంధ్ర జాతీయత్వం
### దుర్గాప్రసాద్ వారణాసి

మన జాతి మనదిరా మన ఖ్యాతి మనదిరా
మహితాంధ్ర జగతియే మనదనంగ


మన గీతి మనదిరా మన రీతి మనదిరా
మహితాంధ్ర రీతియే మనదనంగ

మన భాష మనదిరా మన బాణి మనదిరా
మహితాంధ్ర గీతమే మధుర మనగ

మనమనే భావమే మన మాన మౌనురా
మన మాన మన్నదే మనల మనగ

ఎన్ని జన్మములను యిలనందు జన్మించి
ఈ సమయమునునిట నిటుల నుండు
పుణ్య భాగ్యమొందు పురుషుండ వీవంచు
తెలుసు కొనుము నిన్ను తెలుగు వాడ!

==========================================================




# తెలుగు వెలుగు

## డా. సమ్మెట విజయ.

తేనెలొలుకు భాష
తీయనైన భాష
సుధలు కురియు భాష
సుపరిచిత భాష
కమ్మనైన అమ్మ భాష
అందమైన తెలుగు భాష
అ ఆ లతో శ్రీకారం చుట్టి
కఖలతో కలం పట్టి
గుణింతాలతో ఒంపులు తిరిగి
సంయుక్తాలతో సంగమించి
పదాలతో పల్లవించి
వాక్యాలతో వెలుగు నింపి
కవితలుగా కావ్యాలుగా
కథలుగా వ్యాసాలుగా నవలలు నాటికలుగా
అన్యసాహితీ ప్రక్రియలుగా
సాగరంలా విస్తరించి
ప్రతిపలుకు ఒక చినుకై
అమృతాన్ని వర్షిస్తూ
విశ్వమంతా వ్యాపించి
ఏ దేశమేగినా ఎందుకాలిడినా
మన తెలుగు భాష లెస్స
అనిపించుకుని
జనుల నోళ్ళలో
కవుల కలంలో
గాయకుల గళంలో నిలిచి...
తెలుగు వెలుగులు విరజిమ్మే
సదవకాశాన్ని యువతకిస్తూ
తెలుగుతల్లి కంఠహారం
యువతరానికి ద్వారంగా
నిలిచింది నిత్యనూతనంగా
తెలుగు భాష..మనతెలుగు భాష
మనందరి భాష.

---



ATA 2008
Competitions
II Prize Winner
Kavita
$50

## సజీవ శవ ఆక్రందన

### ఆళ్ళ నాగేశ్వరరావు

కడుపులో మీరు
అడ్డం అరిగారని
మూడుసార్లు కడుపు కోసి
మీ ముగ్గుర్నీ
బయటకు తీశారు వైద్యులు!
ఆ కడుపుకోతలు వలన
వచ్చిందే ఈ నయం కాని వ్యాధి!
మిమ్మల్ని ప్రయోజకుల్ని
చేసే ప్రయత్నంలో
వైద్యం చేయించుకోవడం
మరిచాను ఆనాడు!
ఆ తప్పిదమే
సజీవ శవాన్ని చేసిందీనాడు;
లేకుంటే ఏమిటి?
రేపో మాపో అన్నట్లుగా ఉందని
వైద్యులు చెప్పగా...
ఇంటికి తీసుకెళ్ళి సపర్యలు చేయకపోగా...
బతికుండగానే సజీవ శవాన్ని చేసి
స్మశానానికి చేర్చిన మిమ్మల్ని ఏమనాలి?
చనిపోయాక పున్నామ నరకాన్ని
తొలాగించే వారే కొడుకులు;
మరి బతికుండగానే నరకాన్ని చూపించే మిమ్మల్ని ఏమనాలి?
మానవత్వంలేని నరరూప రాక్షసులనాలి!
మీకూ కొడుకులున్నారు
మీరూ రేపు వృద్ధులౌతారు
నా ఈ దుస్థితి
మీకు రేపు రాకుండా చూసుకోండి...
కనీసం వారికైనా మానవతా విలువలు నేర్పండి. ప్లీజ్...!

## కళామతల్లి ముద్దు బిడ్డలు

### వాసాల వెంకటేశ్వర్లు

జీవితాన్ని వెతుక్కుంటూ
సముద్రాల్ని దాటి వెళ్ళినా!
జనని జన్మభూమిని
మరచిపోని పుణ్యమూర్తులు

డాలర్ యవనికపై
నూతన జీవితాన్ని ప్రారంభించి
ప్రగతి పథంలో సంచరిస్తున్నా
మాతృభాషను మరచిపోని మాన్యులు!

గ్లోబల్ నాగుల
ఆలోచనల బుసలమధ్యన జీవిస్తున్నా
సహజన్ములను మరచిపోక
ప్రోత్సాహిస్తున్న హితవరులు

పాశ్చాత్య తుఫాను
భీభత్సంలో జీవిస్తున్నా
వ్యక్తిగా ఎదిగి
వ్యవస్థను ప్రేమిస్తున్న భగీరధులు

కరెన్సీ తప్ప కన్నీటి విలువని
గుర్తించని సామ్రాజ్యంలో
జీవిస్తున్నా కళారాధన చేస్తూ
కళలకు జీవం పోస్తున్న తపోధనులు

వారు ప్రవాసాంధ్రులు
దూరతీరాల్లో జీవిస్తున్నా
తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్న
కళామ తల్లి ముద్దు బిడ్డలు

# మనమిప్పుడు మాట్లాడటం నేర్చుకోవాలి
## మంచికంటి

మనమిప్పుడు మాట్లాడటం నేర్చుకోవాలి
చెట్లసందు సందుల్లో
వెలుతురు తునకలు రాలు తుంటాయి చూడు
వాటిని ఒక్కొక్కటి ఏరుకుని కళ్ళ కద్దు కోవాలి
గుండెల్నిండా చల్లని గాలున్ని వెచ్చగా పీల్చుకుని
పచ్చనిపచ్చటి జీవధారల వెంట మనసు పారేసుకోవాలి
కళ్ళనిండా కళ్ళు మొలిపించుకుని
వొంటినిండా మమతల స్పర్శను నింపుకుని
ఆకుపచ్చని మనస్సులోకి పరావర్తనం చెందాలి
చల్లని హృదయాల్లో
వెచ్చని సాయంత్రాలు వొంటినిండా పులుముకునే
ఎరుపు రంగుల్ని కళ్ళకద్దుకోవాలి
భూమి తల్లిని సజల నయనాలతో ముద్దాడేందుకు
కదిలి చొచ్చే వాన మబ్బులకు ఎదురుగా నిలబడి
పొగిలి పొగిలి ఏడుస్తూ నమస్కరించాలి
పచ్చటి పైరు తల్లిపై స్వేచ్ఛగా రెక్కల్నీ విప్పార్చుకుని
తారట్లాడే పక్షుల్ని విచ్చుకున్న హృదయాల్లోకి
ఆప్యాయంగా ఆహ్వానించడం నేర్చుకోవాలి
అంతరాంతరాల మూలమూలల్లో కెళ్ళి
సుత్తి ఎత్తిని స్పర్శతో పులకింపజేసే
సంగీత ధారల్ని వీనుల విందుగా స్వాగతించాలి
చేతులు చేతులు పట్టుకుని
ఆకాశంలో విలాసంగా తిరిగే పైరగాల్ని
కళ్ళల్లోకి, శ్వాసల్లోకి సమస్త శరీర రంగాల్లోకీ
ఆవాహన చేసుకోవాలి
అంతకంతకూ ముడుచుకుపోయే
భృకుటి ముడి విప్పేసి
బాల్య జ్ఞాపకాలు ప్రేమోహాల్ని
తలపుల్నిండా నింపుకుని
పగలబడి పగలబడి నవ్వడం నేర్చుకోవాలి
చీకటి తెరల్ని చీల్చుకుంటూ
పూపొదరిళ్ళుంటాయి చూడు
జడలు విరబోసుకుని
వాటినిఆలింగనం చేసుకోవాలి
ఎండి మోడువారి శుష్కించిపోయిన
తలపుల్లో నుండి
పచ్చటి శావిసలు వెదజల్లే
పైర్లను మొలిపించుకోవాలి
తలపైకెత్తి ఆకాశం నిండా
పుచ్చ పువ్వుల్లా పూస్తున్న నక్షత్రాల్ని
రాతిరి రాజ్యాన్ని పక్కుమని నవ్వించే
వెన్నెల పువ్వుని
వొళ్ళు విరుచుకుని రారమ్మని వెనుకకు కేకవెయ్యాలి
అప్పుడప్పుడూ కన్నెర్ర జేసే ఆకాశాన్నీ
చెవులు తుప్పొదిలేలా ఉరిమే ఉరుముల్నీ
తుళుక్కున మెరిన అరిపోయే మెరుపుల్నీ
ఆపైన కుండపోతగా కురిసే వర్షాల్నీ
వొంటినిండా చుట్టుకుని
చిందెయ్యడం నేర్చుకోవాలి
లోహాల్లో పోతపోసి
కరుడు కడుతున్నహృదయాల్ని
పూల చూపుల్లో కరిగించుకోవాలి
కర్కశమౌతున్న మనసు వాకిట
మానవత్వం ముగ్గేసి
తలుపులు బార్లా తెరిచి
మనషుల్ని
ఆహ్వానించాలి
చూడాలి.. చూడాలి చూపు సారించి
దూర తీరపు పొలాల్లోకి
కొండలు దోసిళ్ళతో ఎత్తిపోసే
జలపాతాల్లో మునిగి తేలకపోతే
చచ్చీ చెడీ బతికిన బతుకుకు
ఏనిఘుంటువులోనూ అర్ధం పరమార్ధం
దొరకనే దొరకదు

# జీవనది

## ఏటూరి నాగేంద్రరావు




నాకొక నది కావాలి
నదిని బహుకరిస్తారా ఎవరైనా?
వాకు ఎడారి కావలి
ఎడారిని రాసిస్తారా ఎవరైనా?
నాకు చిరునవ్వు విత్తులివ్వండి
నేను ప్రపంచానికి
ఆనందాల ఖజానాలు పంచిపెడతాను
వొక చిన్న జ్వలిత దృక్కివ్వండి
మనిషిలో చైతన్యాన్ని దుక్కుతాను
మనిషి ఘనం కావచ్చు
మనసు మాత్రం ద్రవ పదార్థమే
కరిగి నీరై వురికే జలపాతం
మనిషి మాంసం ముద్దే కావచ్చు
ముద్దనిండా మమతల కోలాహలం
అనుబంధాల వెచ్చని తపన
పూల తీవెని కదిపినట్టు
మనిషిని కదిపి చూడండి
పూలు రాలినట్టు
చిరునవ్వుల చినుకులు రాలుతాయి
ఆత్మను నిలువెల్లా తడిపేస్తాయి
మనిషి వొక ప్రాణ ప్రవాహం
ఆ ప్రవాహమే యింకిపోతుంది
నాకొ గుండెను దానం చేస్తారా ఎవరైనా?
నేను మనిషిని మరమ్మత్తు చేయాలి
మానవ బంధాల సుగంధాలతో నింపాలి
నమ్మకాల పునాదులు తవ్వాలి
నరాల తీవెల్లో నవరసాల కరెంటు నింపాలి
గుండెలో పావురాయి గూడు కట్టాలి
ఆలోచనల తలపుట్ట నుంచి
నా చికోలు పాముల్ని తరిమేయాలి
ఎవరెప్పుడెక్కడ యెదురుపడ్డా
నవ్వుల వెన్నెల కురిసే చందమామ
ఎవరికంట కన్నీరొలికినా
నిండు మనసుతో తుడిచే ఆత్మీయహస్తం
వొక ప్రేమ వర్షం
తోడు నిలిచే శ్వాస
పిడికెడు పిడికెడుగా బాధను
ఆర్తిగా పంచుకునే వెలుతురు నీడ
వొక తీయని జ్ఞాపకం చేయాలి
మనిషిని జీవనదిని చేయాలి!



## గోడమీద పిల్లి
### కాయల నాగేంద్ర

ATA 2008 Competitions II Prize Winner Kavita $50

వాడికి ఓటు వేసిన
ప్రతి సారీ
మనమే ఓడిపోతుంటాం
వాడేమో పైకి వెళ్లి
మనకు చుక్కలు చూపిస్తాడు
ఓటు వేస్తే
ఇస్తానంటాడు వంద
వాడు గెలిస్తే
అడుగుతాడు వేల చందా
ఓటు కోసం
మనల్ని అడుక్కుంటాడు
వాడు మంత్రి అయ్యాక
మనం అడుక్కోవాలి వాడ్ని
ఎన్నికలొస్తే
మన చుట్టూ తిరుగుతాడు
ఎన్నికలయ్యాక
వాడి చుట్టూ మనం తిరగాలి
ఎన్నికల ముందు
కురిపిస్తాడు వరాలు
ఆ తర్వాత మనకు
పట్టిస్తాడు చెమటలు
ప్రజల సమస్యల్ని
వాగ్దానాలుగా మార్చి
పదవికోసం ఎటయినా దూకుతాడు,
ఊసర వెల్లిలా
రంగు రంగుల చొక్కాలు మార్చుతాడు,
అవకాశం కోసం
గోడమీద పిల్లిలా
నిత్యం చూస్తుంటాడు

## చివరి దశ
### చలపాక ప్రకాష్

ATA 2008 Competitions II Prize Winner Kavita $50

ఆ ప్రశాంత వాతావరణంలో
ఆ ఇంటి వాకిటముందు
ప్రతిరోజూ ఎన్నో పక్షులు కిలకిల లాడుతూ
పులకరింపచేసేవి!
నెమలిపించెం పురివిప్పి పరవశింప చేసేది
లేడి, కుందేళ్ళు చెంగు చెంగున గెంతుతూ
కాలాన్ని అందంగా పరుగులు పెట్టించేవి
ఆ తెలుగు సంస్కృతి వాకిలి చెంత
ఎన్నో రకాల అక్షర పూలన్నీ మాలగా కలిసి
తెలుగుతల్లి మెళ్ళో హారమై నిలిచేవి
అందంగా, బంధంగా పెనవేసుకుంటూ
కళ్ళనెంతో ముచ్చట పరిచేవి!!
కాలం ఎంతో వేగవంతమైంది
ఆంగ్లభాష అంగడికి అన్నీ సరుకులూ అమ్ముడైపోయి
చివరికి తెలుగు సూర్యుడ్నీ వశపర్చేసుకుంది
అది వెలువరించే ప్రచండమైన జ్వాలలకి
తెలుగు లోగిళ్ళలో మంటలు చెలరేగి ఆకాశాన్నంటాయి
సాధూ జంతువులు పరిగెత్తినా, తెలుగుతల్లి మెడలోని
అక్షరమాలలు బలవ్వక తప్పింది కాదు!
ఒకొక్క అక్షరం -
ఒకొక్క వేరుకుంపటి పెట్టుకునే పరిస్థితి
ఒకొక్క అక్షరం-
పరాయి శక్తుల మోకాళ్ళ ముందు మోకరిల్లి
శక్తిహీనులుగా పరాధీనమైయ్యే దుస్థితి
రాజకీయ ఊబిలో బానిసత్వంగా నెట్టే విపస్థితి
కొంతకాలం మరింత వేగంగా పరిగెత్తింది!!
ఇప్పుడు .. ఇప్పుడే అక్షరాలన్నీ బద్ధకాన్ని ఒదిలించుకొని
కళ్ళు తెరిచి చూస్తున్నాయి
మోడుబారిన మెదళ్ళలో

# స్నేహము
## మోహన్ వల్లభజోశ్యుల

స్నేహమనగనేఁమొ జెప్పఁదగు వాడను గాను నేను
స్నేహితులనగ జెప్పగల వారెందరో లేరు గనక నాకు
ఐనా, చెప్పవలసిన జెప్పదు నీఁతీఁతి స్నేహమనగ నేమో
స్నేహితులనగనెవ్వరో నే దెలిసికొని నంత వరకు.

చెయ్యంగ కుదురేది, నిలిచేది కాదు స్నేహబంధం
స్నేహ భావము స్వార్ధరాహిత్యముతో నుదయించును
సహృద్భావాంతరంగమున పెరుగును
వాంఛల, కాకర్షణల, వోఁకడల గావలిన
మనోస్పందననొకే తీఁతిగ గల్గించగలవలె
స్నేహితులన్న, తలంచినంతనె యెల్లయెడెల.

మనకు నచ్చిన వారందరూ హితులనలేము
నచ్చనివారు అహితులని నిర్ధారణముగ జెప్పనూ లేము
మానవ ప్రయత్నమున లభించువారు మనకి నచ్చినవారు
జీవన్మార్గమున దైవప్రేరణచే దాఁటసిల్లి మనస్సు నాకట్టు
గొనువారు
తలంచినంత మాత్రమున మధురానుభూతుల
నందించగలవారు
స్వార్ధరహిత పరిపూర్ణహృదయాన ఉద్ధరించగలవారు
దైవమిచ్చిన స్నేహితులు.

స్నేహమన, కాదు కాలక్షేపమున కొకరికొకరుపకరించుట
కాదు కేవలమవసరములందాదు కొనుట
కాదు ప్రీతివచనముల నిత్యమూరించుట
కానే కాదు గృడ్డిగ నెప్పుడూ మద్దత్తిచ్చి ప్రోత్సహించుటయు
సంఘ శ్రేయస్సుకు, మానవత్వమునకు
తిలోఁదకములిచ్చుట.

సన్మార్గమున బోఁవు రీతుల దోడ్పడుతూ




హీనమార్గములం జారిపడు తరుణంబుల
ప్రియవచనంబుల ప్రీతిగలుగెంచ నెంచక
హితము చెప్పెడువాడె స్నేహితుడు.

స్వలాభ ప్రలోభములకు లోనవక
కష్టసుఖముల జంఝాటమునతిక్రమించ
ఆ అంతర్యామి మార్గమ్ముఁనడువ
ప్రోత్సహించువారే నిక్కముగ స్నేహితులు

ప్రాపంచిక భవభందాతీతులం జేయగలది స్నేహమని
విజ్ఞానులు, విద్యాధికులు నుడువుట సమంజసమేమో!
జగత్తును మనోనేత్రమున అవిచ్చన్నముగ జూఁడగల్గిఁన
కాగలము మనము నందరికి మిత్రులుగ
చూడగల్గుదురందరు, అన్నియు మనలను మైత్రీభావమున

మైత్రీయత ననగనేమో నర్థము జేసికొన
గావలయునే వేరొకటి పెదకుకొన నుదాహరణముగ
బేధభావములేక నందరికి పెలుగు, వేడిని యిచ్చి జీవింప జేయు
సూర్య భగవానుడుండగ అవనిలో అవలోకింపగ

శ్రీరస్తు, శుభమస్తు.

---

**చివరి దశ continued from previous page ..**

'కలిసి ఉంటే కలదు సుఖం' అనే పదం
ఆలశ్యంగా కళ్ళముందు మెరిసినట్లుంది
చెయ్యి చెయ్యి కలిపితే శక్తులన్నీ మహాశక్తులుగా
అవతరించి-
శత్రువుని తుదముట్టించవచ్చని తెలిసినట్లుంది
బుల్లితెరల్ని చీల్చేసి
ప్రాంతీయ అడ్డుగోడల్ని కూల్చేసి
అరాచకీయ దుష్టశక్తుల్ని తుదముట్టించే దశకు వచ్చేసింది
'ఆలోచనా' మహావృక్షం జడలు పెంచుకొని
నలుదిక్కులా పరుచుకొని
పునరుజ్జీవం చెందే చివరి దశకు వచ్చేసింది

# స్టేట్యూ ఆఫ్ లిబర్టి
## భమ్మిడిపాటి కామేశ్వరి

ATA 2008
Competitions
II Prize Winner
Kavita
$50

నీలాల నింగి - నీలి నీలి జలనిధి
నడుమ నింగిని తాకుచు
నిటారుగ ఎత్తైన పీఠాన
ఇంపుగా నిలచిన
ఇంతి ప్రతిమ
స్టేట్యూ ఆఫ్ లిబర్టి

అమెరికా అందలొలికె
అద్భుతమీ శిల్పసుందరి
తలమానికమై
న్యూయార్క్ ముఖద్వారాన
హార్బరు సమీపాన
సందర్శకుల స్వాగతించు రీతి
నిలచిన సెలతి రూపమే
యీ స్టేట్యూ ఆఫ్ లిబర్టి
శిల్పి ప్రతిభాశాలి ఫెడరిక్ అగస్సీ,
బార్త్ హెూల్డి ప్రతిభకు
యింజనీర్ అలగ్జాండర్
ప్రణాళికా చతురతకు
నిదర్శనమై తామ్రలోహాన
నింపుగా మలచబడి
న్యూయార్క్ తరలి వచ్చిన
స్టేట్యూ ఆఫ్ లిబర్టి
లిబర్టి ద్వీపానికే
కలికి తురాయి
రోమన్ రాజవంశ సుకుమార
రమణి రూపాంతరమే
ఈ స్టేట్యూ ఆఫ్ లిబర్టి

రోమన్ కాలపు
వదులు, వదులుగనున్న
శ్వేత వలువలు ధరించి
శిరస్సున సప్తకిరణ
కిరీటము దాల్చిన తటిల్లత
సందర్శకుల నయనానందమైన
సుందర శిల్పమీ
స్టేట్యూ ఆఫ్ లిబర్టి

న్యూయార్క్ నగర
నీలినీలి నిశిది నీడల
పారద్రోలి కాంతిపుంజముల
ప్రసరింపజేయుచు
నావికా మార్గదర్శకమనిపించు
దేదీప్యమాన తేజోమయ
దివ్య స్వేచ్ఛా జ్యోతి ఒకచేత
అమెరికా న్యాయ శాస్త్ర
పరిధినెశాశించు
అపూర్వ న్యాయశాస్త్రగ్రంధము
ఇంకొక చేత బట్టి
ప్రఖ్యాత అమెరికా
స్వేచ్ఛా, న్యాయశాస్త్రముల
సారూప్యమైన
శిల్ప కళాచాతుర్యమునకె
వెలలేని శిల్పసుందరాజ్ఞిగ
నిలచిన స్టేట్యూ ఆఫ్ లిబర్టి

అమెరికా స్వాతంత్ర్య విజయోత్సాహ
శత వార్షికోత్సవ
సందర్భాన
ఫ్రాన్సు ప్రజానీక
బహూకృతిగ
అమెరికా తరలి వచ్చిన
అందాల ప్రతిమ
అపరంజి బొమ్మ యీ
స్టేట్యూ ఆఫ్ లిబర్టి



ATA 2008
Competitions
I Prize Winner
Kavita
$100

# అమెరికాని చూచిన కండ్లు మాట్లాడుతున్నాయి

## పద్మిక్మ S.V.రామా రావు

ఇండియా కంటె అమెరికా
అంతుపట్టని దేశం
అంచనాలకు అందని ఐశ్వర్యం
పారిస్ నగరాన్ని ప్రక్కకు త్రోసి
తనకు తానే ప్రథమ స్థానాన్ని
సృష్టించుకున్నది - కళారంగంలో
యావత్ ప్రపంచాన్నే
కొండంత సైజు కాన్వాస్ మీద చిత్రాలు వేస్తూ
అమెరికన్ స్టయిలు అని అనిపించుకున్నది.
మనుషులూ ఆజానబాహులే!

భూమిపై కట్టిన ఎక్వేరియమ్ లో
సముద్రముండటమేమిటి?
ఎలా తెచ్చారో ఇంతంత
పెద్ద పెద్ద చాపల్ని
స్టింగ్ రేలు, షార్కులు, తిమింగలాల్ని

భూమికి బరువవుతుండే మేడలు
ఈ దేశం విశేషం
ఒక చోట మంచు కురుస్తుంటే
మరొక చోట మండుటెండలు
చలి చలి అనుకుంటూ
ఉండే రాష్ట్రాలు వదలి
వేలకు వేల మైళ్ళ దూరాన ఉండే
వేడి రాష్ట్రాలకు తరలి వెళ్ళే జనసందోహం
పరాయి దేశాలకు పయనించే ప్రజానీకం
వీరందరిని మోసుకు పోయేందుకు
లెఖ్ఖకుమించిన విమానాలు
ఒక్క సంవత్సరంలోనే
"మజలీలు" మార్చే కుటుంబాలు
ఒక్క అమెరికన్లే.

నిజానికి
ఎన్ని రాష్ట్రాలలో ఉద్యోగాలు మార్చినా
ఏ ఏ రాష్ట్రాలలో తిరిగినా
స్వంత రాష్ట్రంలోనే ఉన్నట్లుగ
బ్రతుకుతున్నవారే అమెరికన్లు
ఏ రాష్ట్రం, తన చుట్టూ తాను
లక్షణ రేఖలు గీసుకొని,
ఇతర రాష్ట్రాల వాళ్ళు రాగూడదు
ఉద్యోగాలు వెతుక్కుంటూ
అని అనవు.
తర తమ భేదాలు లేని రాష్ట్రాలు.
అంత తేడా ఇండియాకి అమెరికాకు
ఎంతమంది వచ్చినా
ఇంకా చోటిచ్చే దేశం
ఈ అమెరికా దేశం

శరీర రక్షణకని
ఒంటి నిండా నూనె వ్రాసుకొని
ఎండ పడకుండగ కండ్లకు గంతలు కట్టుకొని
తువాల్లపై
పరచిన దుప్పట్లపై
నిద్రించే, కునుకులు తీసే
సుందరులు, సుందరాంగులు
సూర్యకాంతిని త్రాగుతూ
కందిన, ఒడిలిన శరీరాలతో
అట్లాంటిక్, పసిఫిక్ సముద్రతీరాల
ఇసుక ఒడ్డులపై
వేలకు వేలుగా
పడుకున్న దిగంబర శరీరాలు,
పండిన పంపరపనసల్లా
ఫ్లొరిడా "సన్ కిస్ట్ ఆరెంజెస్" లా

గోదావరి బంగారు కొబ్బరి బోండాల్లా
మెరుస్తున్నాయి ఎండలో.
రంగు రంగు ఝండాలతో
ప్రపంచపు నలుమూలల నుండి
వచ్చిన ఓడలు
లంగర్లు వేసికొని
దూర దూరంగా నిలబడి
కళ్ళార్పకుండగ చూస్తూనే ఉన్నాయి.
ఎన్ని దేశాలనుండో
బట్టల్ని తెచ్చాయి గాబోలు
బీచిపై పడుకున్న
నగ్న, నగ్న శరీరాన్ని కప్పడానికని.

గోపికలు జలకాలాడుతుంటే
వీళ్ళలానే నగ్నంగా
వస్త్రాలపహరించిన
చిలిపి కృష్ణుడు
చెట్టెక్కి
మురళీ గానం చేస్తూ
చూచిన దృశ్యం
ఇలానే ఉందేమో!
ఒకరు నీటిలో స్నానం చేస్తుంటే
మరొకరు సూర్యరశ్మిలో
మునిగి తేలడం
తేడా ఏముందని?

సముద్రమంత సైజు ప్రేమతో
అందర్ని ఆకర్షించే
ఈ దేశమే
అమెరికా దేశం
మేముంటున్నది .. మాకు ఆశ్రయమిచ్చినది

## అమెరికా సామెతలు

### నలమోతు లీలావతి

* ఆరెంజి వస్తూండగానే కారు స్లో చేయాలని పిల్లలకి లెస్సన్ చెప్పి తను రెడ్ లో వెళ్ళినట్లు (కోడలికి బుద్ధిచెప్పి అత్త తెడ్డునాకిందట)

* కారు మొత్తం కదిలిపోయి స్టీరింగ్ ఊడి చేతికొస్తనేగానీ కొత్త కారు కొనలేదన్నట్టు (తడిస్తేనేగాని శింగడు గుడిశ కప్పడన్నట్లు)

* పేపర్సు రాంగ్ అంటూ వీసా యివ్వకపోతే, పదే పదే ఆ పేపర్సుతోనే కాన్సులేట్కు వెళ్ళి, కాళ్ళు ఈడ్చుకొంటూ యింటిదారి వెదుకునట్లు (ఎక్కడ ఉన్నావు కంబళీ అంటే వేసిన దగ్గరే ఉన్నాను గొంగళీ అన్నట్లు)

* ఎపార్టుమెంటులో ఎలుక దూరిందని కరెంటు ట్రీట్మెంటు యిస్తే ఫ్లాటు మొత్తం బూడిద అయి, కటకటాల పాలయినట్లు (తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు)

ATA 2008
Competitions
I Prize Winner
Kavita
$100

# కలల బంగారం

ఈతకోట సుబ్బారావు

ఒక కల కంటాను
నా గురించి
నా దేశం గురించి
నా ప్రజల గురించి
ఇంటింటి పై యింద్ర ధనస్సులు
రెపరెపలాడుతున్న కల
చుక్కలు దీపాలై యింటింటా వెలుగుతున్న కల
పెదవులు చిరునవ్వుల తోడైన కల
పేదరికాన్ని భోగిమంటల్లో విసిరేసిన కల
తూరుపు కిటికీలో కోయిల కూసి
బతుకులన్ని సంగీతసరితలై
ప్రవహించే ఋతువుల సంగమ కల
కిలకిలా నవ్వుతూ కుందేలు పిల్లలన్నీ
ధవళకేతనాలై
పాఠశాల భవనాలపై యెగిసెగిసి పడుతున్న కల
పొలాల నిండా పచ్చని తివాచీలు పర్చుకుని
రైతు కళ్లలోని కన్నీటి చుక్క
సుఖాల ఆల్చిప్పలో రాలిన కల
మడవల్లో కడవల కొద్ది ప్రవహించే ప్రాణజలం
జలపాతమై జీవితంలోకి ప్రవహించే కల
వృద్ధాశ్రమాలకి తాళాలు పడి
అమ్మానాన్నల మమకారం విద్యుత్తు లేని దీప కాంతుల్ని
మనుషులనిండా, మనసుల నిండా వెదజల్లుతూ
రాఖీలు కట్టుకున్న చేతులు
కన్నెపిల్లల చుట్టూ సైనిక కవాతులు చేస్తూ
రైలు బోగిల్లో చీపురు కట్ట
రెండు చేతుల్ని గుండెల ముందు చాచి
కాసులు అడుక్కునే అనాధా పిచ్చిక
కొత్త రంగుల చొక్కా తొడిగి
కుక్క పిల్లతో బంతాట ఆడుకుంటున్నాడు
తెల్లజెండాలు కఫన్ లుగా మారని సరిహద్దు రేఖల్లో
యాపిల్ పండ్ల విందు చేసుకుంటున్న సైనికుని పండగ
రోడ్లపై కురుస్తున్న స్వేద వర్షంలో తడుస్తున్న కూలీ
ఎడారి పర్రల్లోంచి నేలల్లో
జెలలు సెలలు తవ్వి
దోసిళ్ళతో స్వచ్ఛ గంగా జలాన్ని
పరమానందంగా సేవిస్తున్నారు జనం
ఇదిగో ఆరోగ్యాల ఖజానా
క్రీస్తు వారసుడైన వైద్యుని హస్తం తాకగానే
పరిమళించే ప్రాణాలతో నవనవలాడే కుష్టి రోగి
ఆడమ్ ఈవ్ లని క్షమించి
రోగరహిత సమాజ నవ నిర్మాణానికి
ఇటుకలు మోస్తున్న సమస్త దేవుళ్ళు
అంటకాగినతనం, అంటరానితనం యింకెక్కడుంది?
అందరూ ఆత్మాలింగనాలు చేసుకుంటున్న నేలలో
ఈశ్వర్ అల్లా ఖుదా యెహోవా సహపంక్తి భోజనం చేస్తున్నారు
అరబ్బీలో వేదాల్నీ
సంస్కృతంలో ఖురాన్నీ రచిస్తున్నారు
ప్రతి గువ్వా, ప్రతి పువ్వూ
ముషాయిరాలు చేసుకుంటూ
ప్రతి జింకా, ప్రతి పులీ
సమైక్యతావధానాలు జరుపుకుంటూ
అడవి- నగరం భువన విజయంలా వుంది.
సంతోషాలు గుట్టపోసిన తెల్ల కొండలా వుంది
ఇప్పుడొక మనిషిని కలగంటాను
సమస్త మానవజాతి ప్రతినిధినై
విశ్వగోళం పైన విజయ పతాకం ఎగరేస్తున్న మనిషి!

# టెర్రరిజం
## శ్యామ్ విజయ్



అగమ్య పయనంలో అమాయకులను బలిచేస్తున్న టెర్రరిజం

మందుపాతరలతో ఖాకీలను అంతం చేస్తున్న నక్సలిజం

బూటకపు ఎన్‌కౌంటరులతో గుండెలు పగులుతున్న ప్రజాయిజం


ఉన్మాదంతో రక్తపుటేరులు పారిస్తున్న కమ్యూనలిజం

ఇన్ని యిజాల మధ్య నలిగిపోతున్న ఇండియ"నిజం"

రాజకీయ కనుసన్నలలో రంగు మారిపోతున్న నాదేశ పతాకం

# (వి) చిత్రకవిత్వము

## శ్రీ J. రామకృష్ణ శర్మ




వచ్చే పేజీలలో ఈ విచిత్రాలు చూడండి..

1. సర్వతోభద్ర బంధము: ఏ కోణంనుంచి మొదలుబెట్టి చదివినా ఒకటే పద్యము గోచరిస్తుంది! పద్యము అర్థాలు, తాత్పర్యము క్రింద ఇవ్వబడినవి

2. శ్రీ సీతా రామ లక్ష్మణుల పూలమాలలో చంపకమాల! పద్యాన్ని పూర్తిగా చదవడానికి పైనున్న మకుటం చూడండి.

3. శ్రీరామ నామంతో హనుమంతుని చిత్రం.

4. నాగబంధము. సర్పము తలనుండి తోకవరకూ గమనించిన చిత్రముక్రింద వ్రాసిన పద్యము లభించును.

(పంపిన వారు శ్రీ J.S.R. మూర్తి)

# సర్వతోభద్ర బంధము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ధ్యా | సా | స | దా | దా | స | సా | ధ్యా |
| సా | ర | మా | ర | ర | మా | ర | సా |
| స | మా | న | మీ | మీ | న | మా | స |
| దా | ర | మీ | న | న | మీ | ర | దా |
| దా | ర | మీ | న | న | మీ | ర | దా |
| స | మా | న | మీ | మీ | న | మా | స |
| సా | ర | మా | ర | ర | మా | ర | సా |
| ధ్యా | సా | స | దా | దా | స | సా | ధ్యా |


జో॥ రామకృష్ణశర్మ

## అర్థము


ధ్యాసా- అనుక్షణధ్యాసవలన
సదా- ఎల్లప్పుడును; దాస- సేవించువారలకు
సాధన- అందివచ్చు; ఆసార- చకచగా నిగ్గుదేరిన
మార- మనోజునిచే; రమా- లక్ష్మియుతమైన; రస- భూమి
తేత స్థానముగ; అసమానము- సాటిలేనిది; ఈమానము- ఈ
వసంతఋతువు ; ఆసదారము - కోరికల త్రాడు; ఈనన-
ఈ చిగురు పూత; మీరదా- అతిశయింపదా! అతిశ
యించు నని భావము-

## తాత్పర్యము

అనుక్షణ ధ్యాస వలన సేవించు వారలకెల్లప్పుడు
నందివచ్చు మనోజుని విలాసముచే నిగ్గుదేరి లక్ష్మియు
తమైన స్థానముగ సాటిలేనిది ఈ వసంత ఋతువు; ఆ
శా సాధన సూత్రము; ఈ చివురు పూత మిక్కిలి ప్రకాశింపదా!
ప్రకాశించు నని భావము.







భాసుర-లవిలసితము.

శ్రీబల కవితల నర్థివిధేయ - శ్రేయ మబుధ తిమిర విదళనక్రీ
డాబహుదళ పరికల్ప మవాక్య - ప్రాకృతిఁ బడిన రసగతి సువర్ణన్
డాబు మితిగ రచించిప్పిన యట్లు - ద్రాట్లకుఁ బడక సతము నవ విద్యుత్
లోఁబడ [illegible] నలసనతి స్తవనసమా - ల్లోమాబుఁ బరిఁ దనుప సకల మబ్బున